# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 109 పేజీలు - 6 గురువారం 13 మార్చి 2025


## మమత బెనర్జీ యుకె పర్యటనకు కేంద్రం సమ్మతి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:** ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ఉపన్యాసం ఇవ్వడానికి ఈ నెల మూడవ వారంలో లండన్‌కు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రతిపాదిత పర్యటనను కేంద్రం బుధవారం ఆమోదించిందని రాష్ట్ర సచివాలయం నబన్నలో ఒక ప్రతినిధి వెల్లడించారు. మమతా బెనర్జీ ఈ నెల 21న లండన్‌కు బయలుదేరవలసి ఉందని, ఆమె 27న ఉపన్యాసం ఇవ్వవలసి ఉందని ఆ ప్రతినిధి తెలియజేశారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రొ వైస్ చాన్సలర్ జోనాథన్ మిచీ 2023 నవంబర్‌లో బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ కోసం కోల్‌కతాలో ఉన్నప్పుడు మమతను ఆహ్వానించారు. లండన్‌కు మమత విమానం 21న దుబాయి మీదుగా వెళ్లనున్నది. కాగా, మమతా బెనర్జీ యుకెను సందర్శించడం ఇది రెండవ సారి. 2017 నవంబర్‌లో ఆమె ఎడిన్‌బరోలో ఆసియా స్కాట్లాండ్ ఇన్‌స్టిట్యూట్, ఎడింబరో వాణిజ్య మండలి మద్దతుతో స్కాటిష్ డెవలప్‌మెంట్ ఇంటర్నేషనల్ నిర్వహించిన వాణిజ్య సమావేశానికి ఆమె హాజరయ్యారు.



- ☛రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- ☛రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- ☛తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- ☛గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- ☛ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- ☛తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం

## అభివృద్ధి, ప్రగతివైపు

# తెలంగాణ అడుగులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని,

వివరాలు 2లో

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు

వివరాలు 2లో

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

# గవర్నర్ ప్రసంగం

- ☛గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించాలి
- ☛పటుల ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- ☛మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎలాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునే విధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు

వివరాలు 2లో



## గవర్నర్ ప్రసంగంలో

# పస లేదు

**- బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు

వివరాలు 2లో

# తెలంగాణలో మండే కాలం


☛ఎండల తీవ్రత పెరుగుతోంది ☛వాతావరణశాఖ హెచ్చరిక




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా

వివరాలు 2లో

## డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినె ట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభ జనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

☛హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## తెలంగాణలో మండే కాలం

(మొదటి పేజీ తరువాయి)

బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

## 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- 19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- బిఎసి సమావేశంలో నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** 19న తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.

## శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

**- ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నా మన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్టెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాం గం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతు న్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందే మోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి12:** అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు.



మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళుతున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.



## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- పార్టీ శ్రేణుల సంక్షేమంలో జన్మదిన వేడుకలు జరిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** మనకు కావాల్సిన వారందరూ ఆత్మీయులు బంధువులు కార్యకర్తలు ప్రజలు ఎవరైనా సరే వారి పుట్టినరోజు వేడుకలు అందరికీ పండుగ లాంటిది అంటున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్వయంగా తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీకి యువకుల అండదండలు ఎంతో అవసరమని అంటూ మధుసూదన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అసెంబ్లీ ఆవరణలో ఘన స్వాగతం

**- పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణలో భాగంగా బుధవారం అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కెసిఆర్ కు పుష్ప గుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు పార్టీ అధినేత, ప్రతిపక్ష నేతగా కెసిఆర్ హాజరు కావడం పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మా పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కెసిఆర్ సిద్ధమయ్యారని భావనతో ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## ప్రమాదవశాత్తు తన వ్యవసాయ బావిలో పడి యువరైతు మృతి..



**తొలి అక్షరం/మార్చి 12 (చెన్నారావుపేట):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామ యువరైతు తొగరు విజయపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు తన వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రోజువారీగా తన వ్యవసాయ క్షేత్రానికి మొక్కజొన్న వరి పంటలకు నీరు అందించడానికి తాను ప్రతి రోజు ఉదయం తన ఇంటి దగ్గర నుండి వాకింగ్ చేసుకుంటూ తన వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లి మోటర్లు ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి తనకు కాళ్లకు షూ ఉండటంతో పిచ్చి మొక్కలు తట్టి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తోటి వ్యవసాయ రైతులు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి చెన్నారావుపేట ఎస్సై సిబ్బందితో వచ్చి పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ చైర్మెన్ మెరుగు సత్య నారాయణ

**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 12:** మండల కేంద్రంలో ఇంద్రాకిలాద్రి పర్వతం పై వెలిసిన పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కల్యాణబ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల14 జరిగేస్వామి వారి కళ్యాణానికి దేవతమూర్తులకు కుటుంబ సమేతంగా మెరుగు విమల,సత్య నారాయణ దంపతులు,మరియు కుమారుడుమేరుగు భరత్ పట్టు వస్త్రాలు సమర్పించారు, కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, గౌని యాదగిరి, రోహిత్, కాస యాకయ్య,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,అర్చకులు పవనకుమారాచార్యులు, నందనం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



# సామాజిక సేవలో ఇఫ్తార్ విందు ఓ భాగం

**● బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ ● షాద్ నగర్ చౌరస్తా మజీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వై. రవీందర్ యాదవ్ ● బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల హార్షం ● హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకొని, మతాలకతీతంగా ఇఫ్తార్ విందు లను ఏర్పాటు చేయడం సామాజిక సేవలు ఒక భాగమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. బుధవారం షాద్ నగర్ చౌరస్తాలోని మజీద్ వద్ద చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి అంటేనే మత సామరస్యాలకు ప్రతిక అని, ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందు లను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అల్లా దయవల్ల అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని, ముఖ్యంగా రైతులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు మోబిన్ ఘోరీ, అశోక్, మచ్చేందర్, రంగయ్య గౌడ్, చందు నాయక్, చంద్రశేఖర్, రంగయ్య, సాయి యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింటూ, వెంకట్రామ్‌రెడ్డి, జూపల్లి శంకర్, నాయకులు వీరేశం గుప్తా, నక్కల వెంకటేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బిలాల్, పర్వేజ్, అజహార్, సాధక్, చిలకమర్రి ఆనంద్, మహబూబ్, రహమత్ అలీ, అబ్బాస్, మినాజ్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 16న జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**● నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలకాలి**

**● 16వ తేదీన రూ. 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 12:** 16వ తేదీన జరిగే ముఖ్యమంత్రి సభను ప్రతీ ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్లో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చి వాటి శంకుస్థాపనకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి సారిగా వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్ద ఎత్తున జన సమీకరణతో ఘన స్వాగతం పలకాలని తెలిపారు. ఈ సభ లో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం తో మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తెచ్చుకోవాలని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ సభ జయప్రదం కావడానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోయే సరికి కడుపు మండుతోందని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కవితలు ప్రభుత్వంపై అక్కసుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పేరుకే కేంద్ర మంత్రులని వారు ఢిల్లీ లో కంటే హైదరాబాద్ లోనే ఎక్కువగా ఉంటారని, వీరు తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమే వీరి పని ఏద్దేవా చేశారు. అందుకే వారిని దద్దమ్మలు అంటున్నానని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ లు సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సేన - ఎంఆర్పీఎస్ పోరాటానికి సంపూర్ణ మద్దత





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలో వర్గీకరణ అమలుచేసే వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని ఎంఆర్పీఎస్ నిరసన చేస్తున్న పోరాటానికి బీసీ సేన సంపూర్ణ మద్దతు అందిస్తున్నది. వర్గీకరణ వెంటనే అమలు కావలసిన ఆవశ్యకతను మరియు మాదిగలకు న్యాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలనే మన సంకల్పాన్ని, బీసీ సేన స్పష్టంగా ప్రకటిస్తోంది.బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ "మాదిగ హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగాలి. వర్గీకరణ అమలు లేకుండా పరీక్షల ఫలితాలు విడుదల చేయడం మన మాదిగల అర్హత, న్యాయ సాధికారతను కలలు క్షీణపరుస్తుంది. ఈ నిర్దేశాన్ని అవినీతిని, అసమానతలను మరింత వేగవంతం చేస్తుందని మేము భావిస్తున్నామని వారు అన్నారు.అలాగే, పద్మశాలి మహిళా అధ్యక్షురాలు బీసీ సేన అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి గారు మాట్లాడుతూ "ఎంఆర్పీఎస్ చేస్తున్న పోరాటానికి మేము పూర్తి మద్దతు ఇస్తున్నాము. వర్గీకరణను వెంటనే అమలు చేయకపోతే, పరీక్షల ఫలితాల విడుదల మాదిగలకు ఎదురయ్యే అన్యాయానికి మరింత దారితీస్తుంది. మన పోరాటాన్ని నిలబెట్టేందుకు, సమాజంలో న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేయాలని మా ఆశయం."ఈ పద్ధతిలో, బీసీ సేన మాదిగ రిజర్వేషన్ పోరాటంలో ఉన్న ప్రతి వ్యక్తికి, వారి హక్కుల కోసం, సమాజంలో నిజమైన సమానత్వం సాధించేందుకు, ప్రభుత్వంపై మరియు సంబంధిత అధికారులపై మద్దతు చాటుతూ, వెంటనే వర్గీకరణ అమలును నిర్దేశిస్తూ, పరీక్షల ఫలితాల విడుదలను నిలిపివేయాలని కోరుకుంటోందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత,కుమ్మరి నవనీత,బాలమణి ముదిరాజ్,శకుంతల రెడ్డి,లక్ష్మి గౌడ్,సరస్వతి పద్మశాలి,తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జీవన పునర్నిర్మాణ కార్యక్రమం

**● వేల్స్ పార్గో ఆర్థిక సహకారంతో 29 కుటుంబాలకు చేయూత**



**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 12:** గత సెప్టెంబర్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని ఆకేరు వాగు ఉప్పొంగి, ఫకీర తండా జలదిగ్బంధంలో 6 ఫీట్ల లోతు నీళ్లలో చిక్కుకొని, పశుపక్షాదులు, గృహోపకరణాలు, సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలోఉన్న తండావాసులకు దయార్ధ హృదయం గల మానవతావాదులు తమకు తోచిన విధంగా ఉడతా భక్తిగా తమ ఉదారతను చాటుకున్నారు. తమ జీవనో ఉపాధి తలక్రిందులై దిక్కుతోచని స్థితిలో దుర్భర జీవనం కొనసాగిస్తుండగా, చీకటిలో చిరు దీపం వలె మీకు నేనున్నానంటూ ఈ ప్రాంతవాసి ఉమ్మడి వరంగల్ జిల్లా,జడ్పీ మాజీ చైర్మెన్ మేరుగు సత్యనారాయణ కుమారుడు, యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్, స్వచ్ఛంద సంస్థ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్, వేల్స్ పార్గో ఆర్థిక సహకారంతో ఫకీరతండ వాసుల జీవన పునర్నిర్మాణం కొరకు సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో 29 కుటుంబాలకు వివిధ రకాల వస్తువులు, అందించారు. 17 కుటుంబాలకు వంట సామాగ్రి మరియు దుస్తులు,6 కుటుంబాలకు పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను పునర్నిర్మించడం జరిగింది,6 కుటుంబాలకు జీవనోపాధి కొరకు నాలుగు చక్రాల తోపుడు బండ్లు, మరియు కుట్టు మిషన్లు, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం రోజున పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాని కి,ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహశీల్దార్ నాగరాజు, ఎం.పీ.డీ.వో కిన్నెర యాకయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న మెరుగు భరత్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఇంటర్నేషనల్, మేనేజర్, కందూరి రాములు, ఏర్పుకొండ సతీష్, సూర్య ప్రసాద్, సీసీ బీముడు, పకీర తండ మాజీ సర్పంచ్, తండావాసులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినందుకు చాలా సంతోషంగా ఉంది: లాబ్ధిదారులు విజయలక్ష్మి

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** గత పది సంవత్సరాల నుండి తమకు ఇల్లు లేదని చాలా ఇబ్బందులు పడ్డామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి ద్వారా ఇండ్లు లేని మాకు ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మంజూరు చేయడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు హాజపల్లి గ్రామ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు విజయలక్ష్మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు మీడియా ముఖంగా తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్, ఇబ్రహీం, కుప్పనూరు ప్రవీణ్, మరియు గ్రామ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జయపురం గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ బహూకరణ



**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 12:** మండలం లోనిజయపురం గ్రామానికి వంగాల ప్రవీణ్ కుమార్ (వంగాల వారి ఉమ్మడి కుటుంబం , వంగాల వారి చారిటబుల్ ట్రస్ట్) సుమారు లక్ష రూపాయల వ్యయం తోఫ్రీజర్‌బాక్స్( శీతలీకరణ శవపేటిక) ను బుధవారం జయపురం గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేశారు. వారు మాట్లాడుతూ జయపురం ఉమ్మడి గ్రామపంచాయతీలోని ఎవరైనా చనిపోతే ఈ ఫ్రీజర్ బాక్స్ ను వాడుకోగలరు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందుల యాకన్న, జంపాల బిక్షం, రిటైల్ టీచర్ వీరారెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్, వీరబోయిన సురేష్, జాఫర్, కసిరెడ్డి లింగారెడ్డి, పోశాల శ్రీనివాస్, చెన్నారెడ్డి, బుచ్చిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దేశగాని అశోక్, కరోబార్ అన్నంగి శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది అనిల్, వీరన్న, ఉప్పలయ్య వంగాల కుటుంబానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి



**గణపురం, మార్చ్ 12 (తొలి అక్షరం):** మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. దరఖాస్తు చేయుటకు ఈ నెల 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు మరియు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్స్ కు అవకాశం కల్పించ బడుతుందని ఆయన తెలిపారు. యువత సొంత రాష్ట్రంలో కానీ లేదా ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, నమోదుకు pminternship.mca.gov.in ఆన్లైన్ లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 21-24 మధ్య వయస్సు కలిగి ఉండాలని, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూ.లు ఉపకార వేతనం అందచేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్

**తొలిఅక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన V6 రిపోర్టర్ రాంప్రసాద్ నాన్న మోదుగుల సాంబశివరావు మరణించగా వారి మృతదేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,ఈదునూరి సాయికృష్ణ,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,మెట్టు నరసింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు,ఈదునూరి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్,వనం యాకాంతం,మహమ్మద్ అప్జల్, ఎండి పాషా,దుర్గాల అశోక్, బిక్కిరెడ్డి వెంకట్ రెడ్డి,కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట నియోజకవర్గంలో భారీగా బీజేపీలోకి చేరికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల్లో చెప్పింది ఒకటి చేస్తుంది మరొకటి
- 6 గ్యారెంటీలు 66 మోసాలు
- బిఆర్ఎస్‌కి పట్టిన గతే కాంగ్రెస్‌కి పడుతుంది
- ప్రత్యామ్నాయంగా బిజెపి అవతరిస్తుంది: డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



**తొలిఅక్షరం/మార్చి12,(నర్సంపేట ):** నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో మాజీ కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ దొమ్మటి శ్రీను గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లికార్జున్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మయ్య గౌడ్,బత్తిని కుమారస్వామి గౌడ్ దొమ్మటి బచ్చలు,ఈరగోని లింగయ్య,బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్ళాదిస్తున్నారు.ఇప్పటి ప్రభుత్వనికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు.గత 2 నెలల క్రితం అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఏర్పాటు చేసే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేడు మండలానికి ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే ఇండ్ల కోసం ముగ్గులు పోసి ప్రజలను మోసం చేస్తున్నారంన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వనికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పి బీజేపీ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు అని తెలియజేశారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు వల్లే పార్వతలు,పెరుమాండ్ల కోటి,ముచ్చింపుల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ధర్మారం క్రాంతికుమార్,బోట్ల ప్రతాప్ ,పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

- ప్రయాణం సవ్యంగా సాగేదెప్పుడు?
- మేడం కుమారస్వామి బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు..



**తొలిఅక్షరం/మార్చి 12(నర్సంపేట):** నర్సంపేట నియోజకవర్గంలోని లింగగిరి గ్రామానికి చెందిన మేడం కుమారస్వామి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ.... నర్సంపేట నుండి నెక్కొండ వయా జల్లి రోడ్డు మార్గం అత్యంత దారుణ పరిస్థితిగా ఉంది అని అటు ప్రయాణం చేయాలని అంటే నరకప్రాయాన్ని గుర్తు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా కంకర ను పోసి వదిలేసి చాలా కాలమవుతుందని అటువైపుగా ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చేయాల్సిన పరిస్థితిఉందని, లింగగిరి,సూరిపల్లి,గుండెంగా,చుట్టు పక్కల గ్రామాలు, తండాలన్నీ,వర్తక వాణిజ్య చిన్న చిన్న వ్యాపారాలకు నర్సంపేటకు రావాలంటే నెక్కొండ మీదుగా రావాల్సినటువంటి పరిస్థితులు ఉన్నాయి అని తెలియజేశారు. అయితే సాధారణ పరిస్థితి అయితే ఏం అంత పెద్దగా ఇబ్బందులు కాదు కానీ అత్యవసర పరిస్థితి అయితే ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోతుంది అని వారు తెలియ జేశారు.అంతే కాకుండా ప్రయాణాలు చేసేటప్పుడు ఎంతోమంది గాయాలపాలు అయినటువంటి సందర్భాలు కూడాఉన్నాయి,సూరిపల్లి,లింగగిరి,చుట్టుపక్క గ్రామాలు తండాల ప్రజలు నర్సంపేటకు వెళ్లాలంటే ఆటోలు కూడా అటువైపుగా ప్రయాణం చేయడం లేదు.అధిక చార్జీలు వసూలు చేస్తూ వాహనాలను నెక్కొండ మీదుగా తీసుకెళ్లడం జరుగుతుంది అని కాబట్టి చుట్టుప్రక్కల ప్రజానీకానికి తీవ్ర ఇబ్బంది ఉన్నటువంటి నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ప్రాణాలను,వారి కుటుంబాలను కాపాడాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# విద్యార్థులే ఉపాధ్యా యులైనవేళ..!!



**తొలి అక్షరం/ నెల్లికుదురు, మార్చి 12:** నెల్లికుదురు, మండలం శ్రీరామగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను నిర్వహించి అబ్బుర పరిచారు.బుధవారం పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఆయా తరగతి పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. **చిన్న తనంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి-:బొమ్మరాతి సాయిలు,ప్రధానోపాధ్యాయులు.,** చిన్న తనంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరతి సాయిలు అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనదని, స్వయంపాలన ద్వారా విద్యార్థులకు బోధన అనుభూతిని కల్పించే అవకాశం కేవలం విద్యావ్యవస్థలో మాత్రమే సాధ్యమని, విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పవారై సమాజానికి మంచి చేయడంలో ముందుండేలా రూపుదిద్దుకోవాలని సూచించారు.నేడు స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తు తరానికి టీచర్లుగా తయారయ్యేలా విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా అక్షిత్ కుమార్, ఎం ఈ ఓ గా వర్షిత్, హెచ్ఎంగా వెంకట సాయి వ్యహరించగా అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు పాల్గొని విద్యార్థులకు "క్రమశిక్షణ భవిష్యత్ లక్ష్యాల పై ప్రసంగించారు. ఉపాధ్యాయులుగా శ్రీనాథ్, దివ్య, గంగోత్రి ,శివశంకర్, యామిని ,రమ్య ,శివశంకర్ చరణ్ తేజ్, వర్షిత్, భాస్కర్ సాత్విక, అస్మ భవ్య, దీపిక అశ్విని ,తదితరులు వ్యవహరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు విలియమ్స్, భాగ్యమ్మ యాదగిరి కవిత శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి సుధాకర్ మాధురి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

- నర్సింహులపేట తహశీల్దార్ పి నాగరాజు







**తొలి అక్షరం/నరసింహులపేట మార్చి 12:** ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని మండల తహశీల్దార్ పి నాగరాజు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ పి నాగరాజు, అతిథులుగా ఎంపీడీఓ యాకయ్య, ఎస్సై మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక,ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 92 మందికి పరీక్షలు చేయగా 42 మంది ని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి , ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి, ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ లు వెంకటలక్ష్మి, జ్యోతి, సరస్వతి,ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి, తుల్సా నాయక్,సతీష్ , సంధ్య, మంజుల, శిరీష, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- మోత్కూల గూడ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం





**తొలి అక్షరం/నందిగామ, మార్చ్12:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం, మోత్కూల గూడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా వారిని ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు రుక్మయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు.అదేవిదంగా దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలని విషయాలలో స్వయం అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రుక్మయ్య, లింబ్య, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పావని,అమ్మ ఆదర్శం పాఠశాల కమిటీ చైర్మన్ భాగ్యమ్మ , పావని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

- బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్



**గణపురం, మార్చ్ 12 (తొలి అక్షరం):** విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, చరిమల ప్రవీణ్ పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 30% నిధులు నియమించాలి

- రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలి
- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 30% నిధులు కేటాయించడంతో పాటు, విద్యాశాఖ మంత్రిని నియమించాల్సిన అవసరం ఉంది అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. షాద్నగర్ గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఉపాధ్యక్షులు అరుణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తైనా, ఇప్పటికీ విద్యా రంగ సమస్యలు పరిష్కారం కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానాలను కొనసాగిస్తూ, విద్యా రంగ సమస్యలను నిర్లక్ష్యం చేయడం నిరాశను కలిగిస్తోందన్నారు.

**శోభాయమానంగా మారిన విద్యా కమిటీలు** ప్రభుత్వం నియమించే విద్యా కమిషన్లు, ఇతర కమిటీలు కేవలం షోకేస్‌లుగా మారాయని మండిపడ్డారు. విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం బడ్జెట్ కేటాయింపులువిద్యా రంగానికి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా, కనీసం 20% నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి సక్రమంగా నిధులు వెచ్చించకుండా, వాటిని ప్రైవేటీకరణ వైపు నడిపే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని హెచ్చరించారు.

**విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి** విద్యా రంగ సమస్యలు మరింత తీవ్రతరం కాకుండా ఉండాలంటే, విద్యాశాఖ మంత్రిని నియమించాలి. గత 15 నెలలుగా తెలంగాణకు విద్యాశాఖ మంత్రే లేకుండా ఉండటం విచారకరం. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించగలుగుతుందని అభిప్రాయపడ్డారు.

**నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై చర్యలు** రంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారిక గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, అకాడమీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఉన్నతాధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, విద్యార్థులను మోసం చేస్తున్న సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**దశల వారీగా పోరాటం – విద్యార్థి సంఘాలతో ఐక్య ఉద్యమం** ఈ డిమాండ్లపై ఏఐఎస్ఎఫ్ పోరాటాన్ని దశల వారీగా కొనసాగించనుంది. ఇతర విద్యార్థి సంఘాలను ఐక్యపరిచి, విద్యా హక్కుల కోసం మరింత తీవ్రమైన ఉద్యమాన్ని చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గిరిజన కళాశాల హాస్టల్ కమిటీ అధ్యక్షులు పద్మ, అనుష,ప్రకాష్, శ్రీను, రాజేష్, రాహుల్ తదితరులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 12:** చిల్పూర్ మండల కేంద్రంలోని చెల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను వీక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభా ఏర్పాట్లపై సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 12:** ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లోను సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనలకు సంబందించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలి ప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డివోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ మాసం

- జె.పి దర్గా ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్





**తొలి అక్షరం/కొత్తూరు, మార్చ్12:** తెలంగాణ సంస్కృతికి, మతసామరస్యానికి రంజాన్ మాసం ప్రతిక అని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తూరు మండలం జెపి దర్గా లో బీఆర్ఎస్ నాయకులు ఎజాస్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంలో ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ పేరుతో ఆహారాన్ని తీసుకోవడం ముస్లిం సంప్రదాయంలో ప్రధాన భాగమని, ఈ మాసంలో ఉపవాసం ఉండే ముస్లింలకు అల్లా కృప ఉండడంతోపాటు, ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా మురళి కృష్ణ యాదవ్ అన్నారు. అదేవిధంగా ముస్లిం సోదర,సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జెపి దర్గాలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఫలహారాలను ఒకరికొకరు తినిపించుకోవడం సోదర భావానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, నాయకులు పెంటనోళ్ళ యాదగిరి, తస్లీమ్, గోపాల్ నాయక్, జమాల్ ఖాన్, కుమ్మరి కుమార్, గోపి నాయక్, రషీద్, ముఖీద్, జహంగీర్, హనీఫ్, హనుమంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## (టియూడబ్బులుజె)(ఐ జెయూ) జిల్లా ద్వితీయ మహాసభలకు తరలిన జర్నలిస్టులు

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్12:** (టియూడబ్బులుజె)(ఐ జెయూ) రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభలకు స్థానిక జర్నలిస్టులు తరలి వెళ్లారు. మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గ నుండి (టియూడబ్బులుజె)(ఐ జెయూ) మఫిషియల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్ తో జర్నలిస్టులు వాహనాల్లో తరలి వెళ్లారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని ప్రగతి రిసార్ట్స్ లో జిల్లా ద్వితీయ మహాసభలకు నియోజకవర్గం నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మహాసభల్లో చర్చించనున్నారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై ఏమాత్రం స్పందించలేదని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించినందుకు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా (టియూడబ్బులుజె)(ఐ జెయూ) కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భాస్కర్, రమేష్, నీరటి శివ, శ్రీనివాస్, విష్ణు, రాజు, జగన్, రాఘవేందర్ యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, కృష్ణయ్య, మల్లేష్, శంకర్, సలీం, ఫెరోస్ ఖాన్, ఇలియాస్, సమీ, బాలిశ్వర్, రాములు, పవన్, కుమార్, శ్రీనివాస్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



## వంటచేయలేదని భార్యను చంపిన భర్త





**తొలి అక్షరం/సీరోల్, మార్చి 12:** మండల పరిధిలో బూరుగు చెట్టు తండా గ్రామపంచాయతీ మంజా తండా మంగళవారం రాత్రి సుమారు పదకొండు గంటల సమయంలో వంట చెయ్యలేదని మాలోతు కళావతి సుమారు( 30) సంవత్సరాలు భర్త బాలు తీవ్రంగా కొట్టడంతో మృతి చెందడం జరిగింది దీంతో మృతురాలి తల్లి లక్ష్మి సీరోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా వెంటనే ఎస్ఐ సిహెచ్ నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గార్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించండి

- ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కి అఖిల పక్షం వినతి



**తొలి అక్షరం/గార్ల, మార్చ్12:** మండల కేంద్రమైన గార్ల, చుట్టుపక్కల గ్రామాలకు మహబూబాబాద్ జిల్లా నుండి బస్సు సౌకర్యం లేనందున ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే పలు విధాల బస్సులు గార్ల మండల కేంద్రంగా కల్పించాలని అఖిలపక్షం గ్రామ పెద్దల, పలు రాజకీయ నాయకుల తరఫున కార్గో సేవలు కార్యక్రమానికి ఆర్టీసీ ఆర్ ఎం మేనేజర్ రామారావు, సంబంధిత అధికారులు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. రీజినల్ మేనేజర్ రామారావు స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో ఫోన్ ద్వారా విషయాలను తెలియపరచి వెంటనే మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ తరఫున రామయ్య వేలాద్రి నరేందర్ శివకుమార్ తదితర సంబంధిత అధికారులు కార్గో సేవల తరఫున అప్పిరెడ్డి, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.


## వన్నాల విజయలక్ష్మికి నివాళు లర్పించిన టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు



**తొలి అక్షరం/హనుమకొండ,12:** హనుమకొండ హంటర్ రోడ్డు డి- కన్వెన్షన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సతీమణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తల్లి గారైన వన్నాల విజయలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమానికి టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చైర్మన్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సీలింగ్ ఫ్యాన్ పడి విద్యార్థినికి గాయాలు...

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ మార్చి 12:** కరీంనగర్ నగరంలోని సహస్ర జూనియర్ కాలేజీలో ఇంటర్ సెంకడియర్ పరీక్ష రాస్తుండగా విద్యార్థినిపై సీలింగ్ ఫ్యాన్ పడి గాయాలయ్యాయి. ఈ ఘటనలో నీలి శివాన్విత అనే ఇంటర్ సెంకడియర్ విద్యార్థిని పరీక్ష రాస్తోంది. ఈక్రమంలో సీలింగ్ ఫ్యాన్ ఆమె తలపై పడడంతో ముఖానికి గాయాలయ్యాయి. నిర్వాహకులు ప్రథమ చికిత్స చేసి పరీక్షను వ్రాయించారు.






# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

**• కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ**

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.

# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

**- పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా**



కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మిర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించినప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు




తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం.ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. '÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.






# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేందప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివిరిక అండ: కిరణ్ అబ్బవరం హామీ




యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.